అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

నారాయణపేటలో కలెక్టరేట్ వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 2 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం సమీపంలో అమర వీరుల స్తూపం వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ అబ్జర్వర్ ఏ.వాణి ప్రసాద్, కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారికి అభినందనలు తెలిపారు. అమరుల ఆశయాలు, ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ లింగయ్య, జెడ్పీ సీఈవో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జూన్ 2 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జడ్చర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బాదేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వ హించిన వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా జడ్చర్లలోని కోర్టు ఆవరణలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి మహా త్మాగాంధీ, ఆచార్యజయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కోర్టు జడ్జి ముద్దాసలి, జడ్చర్ల అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, యాదిరెడ్డి, విశ్వేశ్వర్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, తిరుపతి పాల్గొన్నారు. జడ్చర్లలోని భూసారపరీక్షా కేంద్రంలో ఏడీఏ ఆంజనేయులుగౌడ్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ ఆంజనేయులు, పీఏసీసీ ఎస్‌లో చైర్మన్ సుదర్శన్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

త్యాగాలు మరువలేనివి

మక్తల్ టౌన్, జూన్ 2 : అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్ వద్ద అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంపీడీవో గోవిందరావు, సీఐ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ పావని, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీకళ, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ రాజేందర్, తాసీల్దార్ కార్యాలయం వద్ద సునీతతోపాటు వివిధ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జూన్ 2 : పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేట రూరల్‌లో..

నారాయణపేటరూరల్, జూన్ 2 : నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి, జా జాపూర్, సింగారం, అప్పక్‌పల్లి, పేరపళ్ల, కొ ల్లంపల్లి , ఊటకుంటతండా, పిలిగుండ్లతండాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేం ద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రాణాప్రతాప్‌సిం గ్, ఎంఆర్‌సీలో, విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో అబ్దుల్‌గని , లేబర్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్ జాతీయ పతాకా న్ని ఎగురవేశారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, రైతువేదికల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మద్దూర్‌లో..

మద్దూర్ (కొత్తపల్లి), జూన్ 2 : మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మండల పరిషత్, తాసీల్దార్, పీఏసీసీఎస్, మండల వ్యవసాయశాఖ కార్యాలయాలతోపాటు పోలీస్ స్టేషన్‌లో కూడా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆదివారం బాలానగర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్, వ్యవసాయశాఖ, పీఏ సీసీఎస్, విద్యా సంస్థలు తదితర కార్యాలయాల్లో తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ విగ్రహానికి నా యకులు, అధికారులు పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ లిఖితారెడ్డి, ఎంపీపీ కమల, జెడ్పీటీసీ కల్యాణి, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, ఎస్సై తిరుపాజీ, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఏవో ప్రశాంత్‌రెడ్డి, ఏపీవో రాజశేఖర్ రెడ్డి, ఏపీఎం నాగరాజు తదితర శాఖల అధికారులతో పాటు నాయకులు లక్ష్మణ్‌నాయక్, జగన్‌నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, హరిసింగ్, శంకర్‌నాయక్, దత్తాత్రేయ, లక్ష్మయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద దేశ నాయకులు, జయశంకర్ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ మమత, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీనివాసులు, పీఏసీసీఎస్ కార్యాలయం దగ్గర విండో చైర్మన్ బాల్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, సూరయ్యగౌడ్ పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో యశోదమ్మ, ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మలతోపాటు వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 2 : మండల వ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, పీఏసీసీఎస్ కార్యాలయంల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూసాపేట మండలంలో..

మూసాపేట, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. అడ్డాకులతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఆయా మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, జూన్ 2: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రమాదేవి, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కౌకుంట్ల, చిన్నచింతకుంటలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 2: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రైతువేదికలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), జూన్ 2: అడ్డాకులలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని అడ్డాకుల బస్టాండ్ ఆవరణలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జూన్ 2: ఎందరో త్యాగధనుల ఫలితమే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అని మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మున్సిపాలిటీ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. అదేవిధంగా ఎంపీడీవో, తాసీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జెండావిష్కరణ చేశారు. వేడుకల్లో తాసీల్దార్ రాజు, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, డాక్టర్ రబ్బు, డాక్టర్ మధుసూదన్, మాజీ ఎంపీపీ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచు సత్తూర్ నారాయణగౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జూన్ 2: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డా.నటరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అనాథ ఆశ్రమంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, సభ్యులు జగపతిరావు, ఉమేశ్, నర్సింహ, లత, వెంకటేశ్వరమ్మ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన డీఐజీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా ఆదివారం మహబూబ్‌నగర్‌లోని డీఐజీ కార్యాలయంలో జోగుళాంబ జోన్ డీఐజీ ఎస్ ఎల్ చౌహాన్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌తోపాటు డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, ఏవోతోపాటు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ కార్యాలయంలో..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని డీసీసీబీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ ఇన్‌చార్జి అధ్యక్షుడు వెంకటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. బ్యాంకు సీఈవో లక్ష్మయ్య, బ్యాంకు ఏజీఎం రాజు, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మేనేజర్ రవితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

మాగనూర్‌లో..

మాగనూర్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అ న్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ రాజు, ఎంపీవో జైపాల్ రెడ్డి, తాసీల్దార్ సతీశ్‌కుమార్, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, సింగిల్‌విండో చై ర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కోస్గిలో..

కోస్గి, జూన్ 2: స్థానిక తాసీల్దార్, ఎంపీపీ, వ్యవసాయ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలతోపాటు పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్, వ్యవసాయాధికారి రామకృష్ణతోపాటు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూన్ 2 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ ఉత్సవాలు నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మాబాయి, తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవో సాయిప్రకాశ్, సీఈవో వెంకట్రాములు, విండో ఉపాధ్యక్షుడు బాలరాజు, నర్సింహానాయుడు, సీటీ రమేశ్, శ్రీనివాస్‌సాగర్, వైద్యాధికారి కీర్తి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూన్ 2 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆవిర్భావ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్, రెవెన్యూ, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ధవాఖాన, ఐకేపీ, గ్రామపంచాయతీ, సింగిల్‌విండో, ఎమ్మార్సీ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు, తాసీల్దార్ నాన్యనాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో గోపీకృష్ణ, ఎస్సై అభిషేక్‌రెడ్డి, డా.నరేష్‌చంద్ర, ఏపీఎం, మాజీ జెడ్పీటీసీ రంగారావు, నాయకులు లక్ష్మయ్య, బంగ్లారవి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో తన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్, ఏఎస్పీలు

జడ్చర్లలోని క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మక్తల్ మున్సిపాలిటీ వద్ద తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పీయూలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

పాలమూరు, జూన్ 2 : పీయూలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ పరిపాలన భవనం వద్ద రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు చంద్రకిరణ్, బషీర్‌అహ్మద్, అంకంభాస్కర్, కిశోర్‌తోపాటు వివిధ విభాగాల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీయూలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

కార్యకర్తల మధ్య మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న మురళీధర్‌గౌడ్

భూత్పూర్, జూన్ 2: మున్సిపాలిటీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్‌ను ఆయన ఇంట్లో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, నర్సింహగౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సురేశ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, అశోక్, సత్యనారాయణ, సాయిలు, అజీజ్, నర్సింహారెడ్డి, యాసీన్, బ్రహ్మయ్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327724-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గులాబీశ్రేణుల గెలుపు సంబురాలు

నారాయణపేట, జూన్ 2 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడం హర్షణీయమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్‌కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అడ్డాలో ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడం జరిగిందని, ఈ విజయం మరిన్ని విజయాలకు తోడ్పాటు అందించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేసి విజయ దుందుభి మోగించాలని కోరారు. అనంతరం పట్టణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగం, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహిమూద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జగదీశ్, మాజీ పట్టణ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, రఘు, శ్రీనివాస్, ప్రకాశ్, అనిల్, దేవరాజ్, అట్టు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జూన్ 2 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు బసంత్, జగదీశ్, రామస్వామి, అచ్చు శ్రీనివాసులు, చంద్రశేఖర్, మతీన్ పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, జూన్ 2 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డి గెలవడంతో ఆదివారం మండల కేంద్రంతోపాటు మునిమోక్షంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుకొన్నారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ నాగన్న, ఎస్టీ ఎస్ మండల అధ్యక్షుడు హరిచందర్, ఎంపీటీసీలు చెన్నయ్య, వెంకట్రాములు, నాయకులు అన్వర్, బసిరెడ్డి, వెంకన్న, అనంతరెడ్డి, అంజనేయులు, శ్రీనివాసులు, శివకుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మే 2 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగర్‌కుం ట నవీన్‌కుమార్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో నవాబ్‌పేట మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు స్థానిక బస్టాండ్ చౌరస్తాలో పటాకులు కాల్చి విజయోత్సవ సంబురాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎన్మన్‌గండ్లలో నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుపై సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, నాయకులు కృష్ణగౌడ్, మెండె శ్రీను, జైపాల్‌రెడ